క్లుప్తంగా

'భూ భారతి' దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి


దరఖాస్తులు పరిశీలిస్తున్న కలెక్టర్

భువనగిరి : భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ అంజిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

7న మత్స్యగిరి ఆలయం మూసివేత

వలిగొండ : ఈ నెల 7వ తేదీ ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆ రోజు మధ్యాహ్నం 12 గంటలకు వలిగొండ మండలం వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మూసివేయనున్నట్టు ఆలయ చైర్మన్ నరేష్‌రెడ్డి, కార్యనిర్వహణ అధికారి మోహనబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి సోమవారం ఉదయం 6 గంటలకు ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ చేసి పూజా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

రామన్నపేట : ఈ నెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష అన్నారు. బుధవారం కోర్టు హాలులో లోక్. అదాలత్ ఏర్పాటు, విజయవంతం కోసం పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీపీ అవినాష్, సీఐలు ఎస్.వెంకటేశ్వర్లు, వెంకటేష్, ఎస్ఐలు నాగరాజు, యుగేందర్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి


రైతులతో మాట్లాడుతున్న జహంగీర్

అడ్డగూడూరు : రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. యూరియా కోసం క్యూ కట్టిన రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మటూరి బాలరాజు, బొల్లు యాదగిరి , వెంకటనర్సు, అనిల్ కు మార్ , శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

భువనగిరి : పట్టణంలోని సంజీవనగర్‌లో శ్రీ నల్లపోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బుధవారం ప్రోగ్రాం ఇన్‌చార్జ్ సుధాకర్, యూత్ కమిటీ సభ్యులు పడిగెం కిషన్, నర్సింహ, శ్రీరాముల రవి, శ్రీనివాస్, వెంకటేష్, మురళీ, శ్రీనివాస్, గోపి, నందకిషోర్ పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి షాదీఖాన భవనంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ షేక్ కరీం, మాజీ చైర్మన్ ఎండీ.ఎజాస్‌పాష, సుంకు బాలచంద్ర, మాజీ కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, కుట్టు శిక్షణ ఇన్‌చార్జ్ అజిత తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం : రాచకొండ పోలీస్ కమిషనరేట్ సౌజన్యంతో మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హై స్కూల్‌లో ఈ నెల 8,9 తేదీల్లో నిర్వహించనున్న మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ బుగ్గ శ్రీశైలం బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

రాఘవాపురంలో వైద్యశిబిరం

ఆత్మకూరు(ఎం) : మండలంలోని రాఘవాపురంలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో మల్లారెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొండ కమలమ్మ, దొండ పురుషోత్తమరెడ్డి, కాటం యాదయ్య పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

మోత్కూరు : యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని స్వేరో కోర్ రాష్ట్ర చీఫ్ కమాండర్ బాబునాయక్ అన్నారు. స్వేరో కోర్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన యాత్ర బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చేరుకుంది. యాత్రకు జిల్లా స్వేరో నెట్‌వర్క్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా స్థానిక పోతాయిగడ్డ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహేంద్రనాథ్, నర్సయ్య, ఎర్రవెల్లి నర్సయ్య, స్వామి, ముకుంద పాల్గొన్నారు.

అసౌకర్యాల రైల్వే స్టేషన్

- బీబీనగర్ స్టేషన్‌లో వసతులు కరువు
- నిర్వహణ లేక నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు
- మంచినీటి సౌకర్యం అంతంత మాత్రమే..
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు


బీబీనగర్ రైల్వే స్టేషన్


తాళం వేసి ఉన్న మరుగుదొడ్లు

బీబీనగర్: బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఈ స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు సాధారణ ప్యాసింజర్ రైళ్లు కలిపి 10కి పైగా రైళ్లు ఆగుతాయి. మండల కేంద్రంలో ఎయిమ్స్ , పరిశ్రమలు ఉండడంతో చుట్టూ పక్క జిల్లాల ప్రజలతో పాటు ఏపీ, బీహార్, ఉత్తరప్రదేశ్, చతీష్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి ఇక్కడ ఉపాధి కోసం వచ్చి పోయే ప్రయాణికులతో పాటు నిత్యం వేల మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈ స్టేషన్ ద్వారా హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తుండడంతో ఈ స్టేషన్ రద్దీగా ఉంటుంది. కానీ అయితే స్టేషన్‌లో సరైన వసతులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

మరుగుదొడ్లకు తాళాలు..
నీటి సౌకర్యం అంతంత మాత్రమే..

నిర్వహణ లేక స్టేషన్‌లో గల మరుగుదొడ్లు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో వాటిని వినియోగించకుండా తాళాలు వేశారు. గత్యంతరం లేక ప్రయాణికులు స్టేషన్ ప్లాట్‌ఫాం పక్కనే గార్డెన్ స్థలాల్లో మలమూత్ర విసర్జన చేస్తున్నారు. నీటి సౌకర్యం కూడా అంతంత మాత్రంగానే ఉంది. కుళాయిల వద్ద ట్యాప్‌లు పాకురు పట్టి చేతులు కడుకునే పరిస్థితి లేకుండా మారాయి. కుళాయిల చుట్టూ కంపచెట్లు పెరిగడంతో పాటు మురుగునీటి నిల్వలతో దుర్వాసన వెదజల్లుతుంది. స్టేషన్‌లో కనీసం టీ, మంచినీటి, కూల్‌డ్రిక్స్ స్నాక్స్ స్టాల్స్ కూడా లేని పరిస్థితి నెలకొంది. స్టేషన్ ఆవరణలో విద్యుత్ దీపాలు కూడా వెలగడం లేదు.దీంతో రాత్రి వేళ్లలో ప్రయాణికులు భయాందోళనకు గురువుతున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి స్టేషన్‌లో కనీస వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

వసతులు కల్పించాలి



మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి వసతి సరిగా లేదు. రైల్వే అధికారులు స్పందించి ప్రయాణికులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నాం.

– పిట్టల అశోక్, బీబీనగర్

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే


కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

భువనగిరి : మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. మహిళా సంఘాలు బలోపేతం చేసేందుకే కామన్ సర్వీస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకు ముందు పట్టణంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. అంతకు ముందు ఆస్పత్రి భవనం పై జరుగుతున్న అదనపు గదుల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ధర్మశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేస్ చీస్తి, రామలింగం, తహసీల్దార్ అంజిరెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ పాండునాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని గాయత్రి కో ఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ వేధింపులు ఆపాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగులు బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బంది గురి చేస్తున్నారన్నారు. అంతకు ముందు బ్యాంకు ఎదుట ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయులు, సదా నంద, రాజు, ప్రభాకర్, షాలిని, స్వాతి, అంజలిదేవి ఉన్నారు.

హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామంలో ఉసిల్లా వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలోని ఉసిల్లా వాగుపై గల లోలెవల్ బ్రిడ్జిని పరిశీలించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, కొండా అశోక్, బాలనర్సింహ్మా, మచ్చ భాస్కర్, చంద్రయ్య, రాజు, కోమురయ్య, శ్రీను, మహేష్, రాజయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

సంస్థాన్‌నారాయణపురం: ప్రజా సమస్యల ప రిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేసి, రాచకొండ ఎత్తిపోతల ద్వారా సాగు జలాలు అందించాలన్నారు. అదే విధంగా గొలుసు కట్టు చెరువులను నింపాలన్నారు. జిల్లా మంత్రులు ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పలు సమస్యలపై తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, నాయకులు దోనూరి వీరారెడ్డి, బచ్చనబొయిన దేవందర్, జక్కలి రాజు, వంగరి రఘు, జక్కర్తి భిక్షం, నందగిరి జగత్‌కుమార్, ఆత్కూరి రాములు, బండమీద కిరణ్, చిలువేరు వెంకటేశం, యాదగిరి, సుధాకర్, లక్ష్మి, శ్రీను, శ్రీనువాస్, లక్ష్మీనర్సింహ, బీరయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న యానాల దామోదర్‌రెడ్డి

భువనగిరిటౌన్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో చెక్క వెంకటేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను కేంద్రం తగ్గించిందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియాను తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు. ఇళ్లు కూలిపోయిన వారికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు కురిమిద్ద శ్రీనివాస్, బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, కళ్లెం కష్ణ, ఎండీ ఇమ్రాన్, బచ్చనగొని గాలయ్య, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, ఏశాల అశోక్, చిగుర్ల లింగం, పేరబోయిన మహేందర్ పాల్గొన్నారు.

చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి : ఎమ్మెల్సీ


షూ అందజేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

యాదగిరిగుట్ట: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, యాదగిరిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బుధవారం షూ ను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంఈవో కె.శరత్ యామిని, ఉపాధ్యాయులు ఉదయ శ్రీ, శీల, నీరజ, శంకరయ్య, రాధిక, బేబీరాణి, గోదవిజయరాణి, సయీద్ ఖాన్, అర్జున్, కరుణాకర్, లలిత, సంగీత, బాల్‌రాజ్, సూరెపల్లి నారాయణ, సుహాసినీ, మాజీ కౌన్సిలర్ సీస విజయలక్ష్మీ కృష్ణగౌడ్, పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సూధగాని హరిశంకర్, జేఏసీ సమన్వయ కర్త బందారపు నర్సయ్య, నీల ఓంప్రకాష్, తిరుమని నాగరాజు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

బొమ్మలరామారం : దాతల సహకారం అభినందనీయమని మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకా రులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు, రూ.10వేలు అందజేశారు. మండల నోడల్ అధికారి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శోభరాణి, ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు నర్సింహ పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

తుర్కపల్లి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం ఎంఈఓ మాలతీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆంబటి శోబారాణి, ఎస్.వెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, కవిత, రామ్మోహన్, ధనలక్ష్మి,రమేష్, సంధ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మల్లాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గవ్వల రాములు, ఉపాధ్యాయులు సంగీత, సుజాత, చంద్రశేఖర్, వినోద్ కుమార్, సరేందర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల పెంపు హర్షణీయం

ఆలేరురూరల్ : స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పేరపు రాములు అన్నారు. బుధవారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీరాములు, కొరుటూరి భిక్షపతి, స్వామి, సిద్దులు, రామ్‌నర్సయ్య, లక్ష్మణ్, దంతూరి స్వామి, రాజాలు, రాములు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచాలి

ఆత్మకూరు(ఎం): అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ జె. రాములు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీకేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కేంద్రంలోని గుడ్లు, పాలు, బియ్యాన్ని పరిశీలించారు. ఆయన వెంట సూపరింటిండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ ధనమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

వలిగొండ : మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఎంపీడీఓ జలంధర్ రెడ్డి సందర్శించారు. చిన్నారులకు పౌష్టికరమైన ఆహారం అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించొద్దన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ , పీజీ కళాశాల విద్యార్థులు బుధవారం పట్టణంలోని వైఎస్సార్ గార్డెన్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సింగనబోయిన మల్లేశం, కళాశాల డైరెక్టర్ డాక్టర్ బి సూర్యనారాయణరెడ్డి, వైఎస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ నవీన్ పాల్గొన్నారు.

పాల బిల్లులు చెల్లించాలి

వలిగొండ : పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మదర్ డెయిరీ పాలకవర్గం నుంచి గత నాలుగు నెలలుగా పాల రైతులకు బిల్లులు అందడం లేదని వాపోయారు. బిల్లులు అందక పాల రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. పాలకవర్గం కాలయాపన చేస్తూ బిల్లులు చెల్లించడం లేదని వెంటనే రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలన్నారు.

వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు


భువనగిరి పెద్ద చెరువు వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీపీ అక్షాంశ్ యాదవ్


బీబీనగర్ పెద్ద చెరువువద్ద నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీఓ

భువనగిరి : భువనగిరి పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను బుధవారం డీసీపీ అక్షాంశ్ యాదవ్ పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఏసీపీ రాహుల్‌రెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, పట్టణ సీఐ రమేష్, మున్సిపల్ కమిషనర్ రామలింగం, భువనగిరి ఉత్సవ సమితి అధ్యక్షుడు రత్నపురం శ్రీశైలం, దేవరకొండ నర్సింహచారి, సుర్వి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

ఆలేరు : పట్టణంలోని గోధుమకుంట చెరువు వద్ద చేపట్టిన గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను బుధవారం ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పరిశీలించారు. గణేశ్ శోభాయాత్ర కొనసాగే రూట్‌లలో ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చివేయించారు. బైపాస్, చెరువు వద్ద గుంతలు లేకుండా మున్సిపల్ సిబ్బంది మట్టిని పోయించారు. చెరువు వద్ద సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చెరువు వద్ద అవసరమైన సేవలు అందించేందుకు 10మంది మున్సిపల్ సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. భక్తుల కోసం తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అందుబాటులో గజ ఈతగాళ్లు

చెరువు వద్ద నలుగురు గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారని ఆలేరు ఎస్ఐ వినయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బైపాస్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులను నియమిస్తూ ట్రాఫిక్ సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

గణపతి మండపాల వద్ద తనిఖీలు

ఆలేరు పట్టణంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లోని గణపతి మండపాల వద్ద బుధవారం బాంబ్‌స్క్వాడ్ బృందం తనిఖీలను నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ యాలాద్రి,ఎస్ఐ వినయ్, ఏఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద చేపట్టిన గగణేశ్ నిమజ్జన ఏర్పాట్లను బుధవారం ఆర్డీఓ కృష్ణారెడ్డి డీసీపీ అక్షాంక్ యాదవ్, ఏసీపీ రాహుల్‌రెడ్డి, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డిలు పరిశీలించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు చెరువు వద్ద ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని అక్కా చెల్లెళ్ల చెరువు వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను బుధవారం ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, ఎస్సై యుగంధర్ పరిశీలించారు. విద్యుత్ దీపాలు, క్రేను, బారికేడ్లు, మంచినీటి వసతి, వైద్య సదుపాయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన


చౌటుప్పల్ : బోధనాభ్యాస పరికరాలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


మోత్కూరు : టీఎల్ఎం మేళాను తిలకిస్తున్న ఎంఈవో గోపాల్‌రెడ్డి


గుండాల : టీఎల్ఎం మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చౌటుప్పల్ : కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన ఉంటుందని ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో బుధవారం నిర్వహించిన మండలస్థాయి బోధనాభ్యాస సామాగ్రి మేళాను వారు ప్రారంభించి మాట్లాడారు. బోధన ఉపకరణాలతో చేసే బోధనతో విద్యార్థులకు పాఠాలు సులువుగా అర్థం అవుతాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీవో సందీప్‌కుమార్, సీఐ మన్మథకుమార్, ఎంఈవో గురువారావు,ఏఎంవో అఫ్గాన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివకుమార్, దుర్గయ్య, సత్యనారాయణ, గిరిధర్‌బాబు పాల్గొన్నారు.

ఉపకరణాలతో బోధన సులభతరం

మోత్కూరు : అభ్యసన ఉపకరణాలతో బోధన సులభతరం అవుతుందని ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం మేళాను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ పబ్బు అరుణ, హెచ్ఎంలు వై.కమలాకర్‌రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన టీఎల్ఎం మేళాను బుధవారం ఎంపీవో మన్నె అగ్గిరాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.దేవేందర్‌రావు, ఎస్ఐ తేజమ్‌రెడ్డి, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం చంద్రకళ, ఆర్పీలు జంపాల రాజు, నరేష్, లింగయ్య, బసవలింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు.. నిమజ్జనాలు


యాదగిరిగుట్ట : గణపతి వద్ద పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


ఆలేరు : వర్తకసంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు


భూదాన్‌పోచంపల్లి : గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న భగత్‌సింగ్ యువజన మండలి సభ్యులు


భూదాన్‌పోచంపల్లి : గణపతి మండపం వద్ద అన్నదానం చేస్తున్న ఎస్ఐ భాస్కర్‌రెడ్డి


సంస్థాన్ నారాయణపురం : అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ జగన్

నూతన కమిటీల ఎన్నిక

మోత్కూరు : మోత్కూరు పట్టణ కిరాణం షాప్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం స్థానిక ఆర్యవైశ్య భవనంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గౌరు సత్యనారాయణ, అధ్యక్షుడిగా సోమ సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం మోహన్ రెడ్డి, కోశాధికారిగా బుక్క కమలాకర్, ఉపాధ్యక్షులుగా సోమ సందీప్, బుంగపట్ల కృష్ణ, పూల పెద్దిరాజు, సహాయ కార్యదర్శులుగా దుస్స శ్రీను, బొల్లెపల్లి సీతయ్య, గౌరవ సలహాదారులుగా గౌరు చంద్రశేఖర్, గౌరు శ్రీనివాస్, మాశెట్టి లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులుగా బుర్ర రమేష్, మంచె కుమార్, బీసు సతీష్, బండారు కోటి, దామెర సురేష్, బీసు సోమయ్య, సోమ హరికృష్ణన్, దేవదాస్ మహాదేవ్, ప్రకాష్, వెంకన్నను ఎన్నుకున్నారు.

శాలివాహన సంఘాల కమిటీలు..

మోత్కూరు పట్టణం, బుజిలాపురం, పాడిచేడు గ్రామాల శాలివాహన సంఘాల నూతన కమిటీలను ఆ సంఘం మండల కన్వీనర్ మారుపాక భిక్షపతి, కోకన్వీనర్ నరుకుడు బిందెల శ్రీనివాస్ బుధవారం ప్రకటించారు. మోత్కూరు పట్టణ కమిటీ అధ్యక్షుడిగా నిలిగొండ నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా నిలిగొండ సుధాకర్, కోశాధికారిగా నిలిగొండ నర్సయ్యలను ఎన్నుకున్నారు. బుజిలాపురం కమిటీ అధ్యక్షుడిగా చేతరాశి నరేష్, ప్రధాన కార్యదర్శిగా చేతరాశి సత్తయ్య, కోశాధికారిగా రావులపల్లి సత్తయ్య, పాడిచేడు కమిటీ అధ్యక్షుడిగా మారుపాక స్వామి, ప్రధాన కార్యదర్శిగా మారుపాక నర్సింహ, కోశాధికారిగా మారుపాక మహేష్‌లను ఎన్నుకున్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

రామన్నపేట : అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ రాములు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉపాధి పనుల జాతర, వన మహోత్సవం కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవూఫ్‌అలీ, పీఆర్ఏఈ బి.గాలయ్య, ఏపీఓ వెంకన్న, హౌజింగ్ ఏఈ కె.సురేష్ పంచాయతీ కార్యదర్శులు టీఏ, ఎఫ్ఏలు పలువురు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ స్కూల్ విద్యార్థులకు బుధవారం ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పించారు. కిందులో భాగంగా స్థానిక యాక్సిస్ బ్యాంకుకు విద్యార్థులను తీసుకెళ్లి ఖాతాదారులు నగదు జమ చేయడం, తీసుకెళ్లడం, వాటి నిర్వహణ రికార్డులలో ఎలా పొందు పరుస్తున్నారనే వివరాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయినీలు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.